News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 01 | సంచిక :331 | ఖమ్మం | బుధవారం,జనవరి 10, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# కొత్త ప్రభుత్వంపై కోటి ఆశలు

## నిరుద్యోగులలో చిగురిస్తున్న ఆశలు

గెలిపిస్తే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని గతంలో హామీ

అధికారం చేపట్టాక చర్యలు తీసుకుంటారా?



సి కే న్యూస్ ప్రతినిధి (సంపత్) జనవరి 08
2014లో తెలంగాణ ఏర్పడిన నాటి నుండి ఉద్యోగ నోటిఫికేషన్ల విషయంలో ప్రభుత్వం చిన్న చూపు చూసింది. తొమ్మిది సంవత్సరాల పాలనలో గత ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వడంలో దారుణంగా నిర్లక్ష్యం చేసింది. నీళ్ళు నియామకాలు అంటూ యువతను ఉర్రూతలూగించిన ఉద్యమ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత చేతులెత్తేసింది. గంపెడాశతో ఉన్న నిరుద్యోగులను నట్టేట ముంచింది. కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత అయినా నోటిఫికేషనలు వస్తాయని పుస్తకాలను మళ్లీ తిరిగేస్తున్నారు నిరుద్యోగులు.

వివరాలు 2లో..



# మేడిగడ్డపై విజిలెన్స్ తనిఖీలు

ఈఎన్సీ ఆఫీసుతో పాటు 12 చోట్ల సోదాలు

తనిఖీల్లో పాల్గొన్న 50 మంది ఆఫీసర్లు

ఉదయం నుంచి కొనసాగుతున్న రెయిడ్స్

మహాదేవ్ పూర్ నుంచి హైదరాబాద్ కు ఫైళ్లు

మేడిగడ్డ , కన్నెపల్లి పంప్ హౌస్ ల ఆఫీసుల్లోనూ..

జలసౌధలోనే ఉన్న ఈఎన్సీ మురళీధర్ రావు

సీకే న్యూస్ హైదరాబాద్ : కాళేశ్వరంలో అంతర్భాగమైన మేడిగడ్డ బ్యారేజీపై విజిలెన్స్ తనిఖీలు మొదలయ్యాయి. ఇవాళ ఉదయం నుంచి జలసౌధలోని ఈఎన్సీ ఆఫీసుతో పాటు ఉమ్మడి కరీంనగర్, భూపాలపల్లి జిల్లాల్లో 12 ఆఫీసుల్లో 50 మంది విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. మహాదేవ్ పూర్ లోని నీటిపారుదల శాఖ డివిజన్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించిన అధికారులు రికార్డులు సీజ్ చేసి హైదరాబాద్ తీసుకెళ్లారు. ఎల్ఎండీ కాలనీలోని కాళేశ్వరం అనుబంధ ఇరిగేషన్ ఆఫీసులోనూ తనిఖీలు చేశారు. అక్కడి నుంచి రికార్డులను అధికారులు తీసుకెళ్లినట్టు తెలుస్తోంది. మేడిగడ్డ , కన్నెపల్లి పంప్ హౌస్ లకు సంబంధించిన కార్యాలయాల్లోనూ తనిఖీలు కొనసాగుతున్నాయి. మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోయిన నేపథ్యంలో అనేక విమర్శలు వెల్లువెత్తాయి. సెంట్రల్ డ్యాం సేఫ్టీ అధికారులు

వివరాలు 2లో..

# ఫార్ములా ఈ-రేస్‌తో ఎలాంటి ప్రయోజనం లేదు

- ఫార్ములా ఈ-రేస్ గురించి ప్రజలకు వాస్తవాలు తెలియాల్సి ఉందన్న మల్లు భట్టి
- ప్రతి పైసా ప్రజల అవసరాల కోసం ఖర్చు చేస్తామని స్పష్టీకరణ
- ఈ-రేస్ పేరుతో ఓ కంపెనీ టిక్కెట్లు అమ్ముకొని లబ్ధి పొందిందని విమర్శలు





వివరాలు 2లో..

# ‘సీఎం’ కంటే కేసీఆరే పవర్‌ఫుల్

## కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఎలా ఉంటుందో ఊహించుకోండి..



- ఖమ్మం లోక్ సభ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో కేటీఆర్ వ్యాఖ్య
- పార్లమెంట్ నియోజకవర్గాల సమీక్ష తర్వాత అసెంబ్లీల వారీగా సమీక్షలు ఉంటాయని వెల్లడి
- ఖమ్మం లోక్ సభ స్థానాన్ని కచ్చితంగా గెలుచుకోవాలని సూచన
- కాంగ్రెస్ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్న కేటీఆర్

వివరాలు 2లో..

# ధరణి సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం

సీకే న్యూస్ హైదరాబాద్ :ధరణి సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఐదుగురి సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ కన్వీనర్ గా సీసీఎల్ఏ సభ్యుడు ఉంటారు. సభ్యులుగా ఎం.కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ రేమండ్ పీటర్, అడ్వొకేట్ సునీల్, మాజీ డిప్యూటీ కలెక్టర్ మధుసూదన్ లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ధరణి పోర్టల్ అంశాలను అధ్యయనం చేయ నుంది. అలాగే వెబ్ సైట్ పునర్నిర్మాణంపై సిఫార్సులు చేయనుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజావాణికి

వివరాలు 2లో..



# మహబూబ్‌నగర్ జిల్లాతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది

సీకే న్యూస్ హైదరాబాద్ :మహబూబ్ నగర్ జిల్లాకు తనకు ఓ ప్రత్యేక అనుబంధం ఉందని.. కేసీఆర్, ఇక్కడి నుంచి పోటీ చేసిన నాటినుంచి తనకు అనుబంధం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తనకుకు నిజామాబాద్ ఎట్లనో.. మహబూబ్ నగర్ అట్లేనని చెప్పారు. ఇక్కడి ఎంపీగా ఉండే.. కేసీఆర్ తెలంగాణ సాదించాడని... అది చాలా గర్వ కారణమన్నారు ఆమె.
జనవరి

వివరాలు 2లో..



# కొత్త ప్రభుత్వంపై కోటి ఆశలు

- మొదటి పేజీ తరువాయి

అయితే నోటిఫికేషన్లు వచ్చినా కూడా నిరుద్యోగులకు ఏజ్ బార్ రూపంలో ప్రమాదం ఉండడంతో కలత చెందుతున్నారు. గత ప్రభుత్వం జనరల్ అభ్యర్థులకు పద్దెనిమిది నుండి ముప్పై ఐదు సంవత్సరాలు ఉన్న వయసును పదేళ్లు పెంచినా ఎన్నికల ఎఫెక్ట్ లీకేజీల వ్యవహారాలుతో వయోపరిమితి దాటిన నిరుద్యోగులు ఉక్కిరి బిక్కిరైయ్యారు. ప్రస్తుత ప్రభుత్వమైనా స్పందించి మరో రెండు మూడేళ్లు పెంచితే వారికి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని కొంతమంది విద్యావేత్తల అభిప్రాయం పడుతున్నారు.

ఇప్పటికేఉద్యోగాల నోటిఫికేషన్లు ఆలస్యం కావడం వల్ల వయోపరిమితి వల్ల చాలామంది అభ్యర్థులు నష్టపోతున్నారు. గతంలో ఆస్క్ కేటీఆర్ కార్యక్రమంలో అభ్యర్థులు వయోపరిమితి గురించి అడిగినా పట్టించుకోలేదు.

## నిరుద్యోగ భృతి కథ కంచికి చేరింది:

గత ప్రభుత్వం చేసిన దగాకోరు వాగ్దానాలలో నిరుద్యోగ భృతి ఒకటి. ప్రభుత్వ హామీ కోసం ఎంతో ఎదురు చూసిన అభ్యర్థులకు నిరాశే మిగిలింది. ముఖ్యంగా వయోపరిమితి దాటిన నిరోధ్యుగులకు కాగితాలకే పరిమితమైన హామిపై ఆశ చచ్చిపోయింది. కనీసం నిరుద్యోగులెవరో దానికి మార్గదర్శకాలను తయారుచేసే ప్రక్రియ కూడా మొదలు కాకపోవడంతో నిరుద్యోగ భృతి సాకారమవుతుందనే నమ్మకమూ వారిలో లేక

ఎదురు చూడడం కూడా మానేశారు. ఒకవేళ ప్రభుత్వం నిరుద్యోగ భృతిని అమలు చేసి ఉంటే కోచింగుల కోసం అప్పులు చేయాల్సిన అవసరం ఉండేది కాదు. ఏది ఏమైనా సొంతంగా ఉపాధి పొందడానికి అవసరమైన చర్యలు తీసుకోకుండా యువతను సోమరి పోతులను చేసే నిరుద్యోగ భృతి కథ ఎట్టకేలకు కంచికి చేరింది.

## వయో పరిమితి గురించి లేఖాస్త్రాలు సంధించిన రేవంత్:

గత ప్రభుత్వం పై ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నిరుద్యోగుల సమస్యలపై గత ప్రభుత్వాన్ని లేఖల ద్వారా ప్రశ్నించారు. ఎనిమిదేళ్లుగా ఉద్యోగ నోటిఫికేషన్ల జారీలో అలసత్వం చూపించడం వల్ల చాలామంది అభ్యర్థులకు ఏజ్ బార్ అయిపోయిందని ప్రభుత్వం పదిహేడు వేల పోలీస్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చినా ప్రభుత్వ నిర్వాకం వల్ల లక్షలాది మంది ఉద్యోగాలకు దూరం అవుతున్నారని దుయ్యబట్టారు. కరోనా వల్ల చాలా మంది ఉద్యోగాలు కోల్పోయారు. దీనికి తోడు నాలుగేళ్ల తర్వాత నోటిఫికేషన్ ఇచ్చారు. దీంతో చాలామంది ఉద్యోగార్థులు కానిస్టేబుల్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్నారు. అయితే ప్రభుత్వం మూడేళ్లు మాత్రమే వయోపరిమితి సడలింపు ఇవ్వడంతో దాదాపు నాలుగు లక్షల మంది నిరుద్యోగులు కానిస్టేబుల్ ఉద్యోగాలకు దూరం అయ్యారు. వారికి అన్యాయం జరక్కుండా కానిస్టేబుల్ పోస్టుల భర్తీలో ఐదేళ్ల పాటు వయోపరిమితి ఇవ్వాలి" అని తన లేఖలో డిమాండ్ చేశారు రేవంత్ రెడ్డి.

## కొత్త ముఖ్యమంత్రి అండగా నిలుస్తారా?

ప్రస్తుతం ఓబీసీలకు ముప్పై నాలుగేళ్లు ఎస్సీ ఎస్టీ బీసీలకు ముప్పై తొమ్మిదేళ్లు దివ్యాంగులకు నలభై నాలుగేళ్లు వయో పరిమితిగా ఉంది. గరిష్ట వయోపరిమితిని పదేళ్లకు పెంచాలని అనుకుంటున్నట్టు గత ముఖ్యమంత్రి ప్రకటించారు. దీని ప్రకారం ఓబీసీలకు నలభై నాలుగేళ్లు ఎస్సీ ఎస్టీ బీసీలకు నలభై తొమ్మిదేళ్లు దివ్యాంగులకు యాభై నాలుగేళ్లు ఉన్న వారు ప్రభుత్వం ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది. దీని వల్ల సుమారు లక్ష మంది వరకు లబ్ధి పొందవచ్చు. కానీ రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు తారుమారై అధికారం చేతులు మారింది. ఇప్పటికీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు నలభై అయిదు లక్షల మందికి పైగా నిరుద్యోగులు ఉన్నట్లు ఒక అంచనా. కొన్ని నివేదికలు కూడా ఇవే గణాంకాలను వెల్లడిస్తున్నాయి. ఇరవై ఆరు లక్షల మంది వరకూ నిరుద్యోగులు టీఎస్‌పీఎస్సీలో ఓటీఆర్ (వన్ టైమ్ రిజిస్ట్రేషన్) నమోదు చేసుకున్నారు. వీరంతా కేంద్ర రాష్ట్ర ఉద్యోగాలతో పాటు

బ్యాంకింగ్ రైల్వే లాంటి వివిధ శాఖల ఉద్యోగాల కోసం పోటీ పడుతున్నారు. వేల సంఖ్యలో ఉండే ఉద్యోగాల కోసం లక్షల మంది పోటీ పడుతున్నారు. మరి గతంలో నిరుద్యోగుల తరఫున గొంతెత్తిన రేవంతన్న అధికారం వచ్చాక వారి కోసం ఏం చేస్తారో

అని నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా నిరుద్యోగ సభలు నిర్వహించి టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీని ఒక రాజకీయ అస్త్రంగా మార్చి దాన్ని బిఆర్ఎస్ పార్టీ పతనానికి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు పునాదిగా మార్చారు రేవంత్ రెడ్డి. కెసిఆర్ తొమ్మిదిన్నరేళ్ళ పరిపాలనలో తెలంగాణలో ఉద్యోగాలు రాక ఆగ్రహంతో ఉన్న యువతరానికి కాంగ్రెస్ ఒక ప్రత్యామ్నాయంగా చూపడంలో రేవంత్ సక్సెస్ అయ్యారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. అందుకే కొత్త ముఖ్యమంత్రి నుండి సానుకూల నిర్ణయం కోసం లక్షల మంది నిరుద్యోగులు కళ్ళు అరమోడ్పులు చేసుకుని చూస్తున్నారు.

# మహబూబ్‌నగర్ జిల్లాతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది

- మొదటి పేజీ తరువాయి

9వ తేదీ మంగళవారం జిల్లా కేంద్రంలో కవిత మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ జిల్లా నుంచి వలసలు ఎట్లా ఆపాలో.. చాలా స్టడీ చేసినమని తెలిపారు. ఇక్కడ సాగు యోగ్య భూమి 35 లక్షల ఎకరాలు ఉండి.. నీరు లేకనే ప్రజలు వలస పోతున్నరని.. ముఖ్యమంత్రి అయిన తర్వాత కేసీఆర్ వెంటనే 11 లక్షల ఎకరాలు సాగులోకి తెచ్చారని చెప్పారు. ఎన్నికలలో మనం ఆశించిన స్థాయిలో ఫలితం రాలేదు.. కానీ మనం ఉద్యమ కారులం.. తప్పు ఎక్కడ జరిగిందో తెలుసుకోవాలి.. పోరాడాలి.. అదైర్య పడాల్సిన పనిలేకుండా ముందుకు సాగాలని కార్యకర్తులకు పిలుపునిచ్చారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనుల్లో 90 శాతం పనులు పూర్తి అయ్యాయి.. మిగతా 10 శాతం పనులు మాత్రమే పూర్తి కావాలని అన్నారు. ఇదే పాలమూరు నుంచి సీఎంగా రేవంత్ రెడ్డి ఉన్నారని.. కానీ, ఈ ప్రాజెక్టు టెండర్లు కాన్సల్ చేస్తామంటున్నారని.. ఎందుకు చేస్తారో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. దీనపై అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని అన్నారు. చివరి అనుమతుల కోసం సీఎం రేవంత్ యత్నించాలన్నారు. ప్రధాని మోడీతో కేసీఆర్ కు సత్సంబంధాలు లేనందుకే.. కేంద్రం సహకరించ లేదని సీఎం రేవంత్ అన్నారు.. మరి మీరు సత్సంబంధాలు పెట్టుకోండి.. లేదా కొట్లాడండి.. కానీ, పనులు చేయండని అన్నారు. కాంగ్రెస్ హామీ ఇచ్చినట్లు కొత్త పెన్షన్స్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఊసే లేదని... ప్రభుత్వానికి వంద రోజులు టైమ్ ఇస్తామని.. హామీలు నెరవేర్చకపోతే ప్రజల తరుపున కొట్లాడుతామని హచ్చరించారు కవిత. పార్లమెంట్ లో తెలంగాణ కోసం పొరాడేది కేవలం బీఆర్ఎస్ మాత్రమేనని.. కాబట్టి వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్తులను గెలిపించాలని ఎమ్మెల్సీ కవిత కోరారు.

# మేడిగడ్డపై విజిలెన్స్ తనిఖీలు

- మొదటి పేజీ తరువాయి

సైతం మేడిగడ్డ లోపాలను ఎత్తి చూపారు. ప్రాజెక్టు నిర్మాణం లోనే లోపాలున్నాయని తేల్చిన సంగతి తెలిసిందే. దీనిపై జ్యుడిషియల్ విచారణ జరిపిస్తామని సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇటీవలే ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎల్ఎండీ కాలనీలో ఉన్న కాళేశ్వరం అను బంధ కార్యాలయంలో ఫైళ్లు మిస్సయ్యాయని వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం విజిలెన్స్ తనిఖీలు చేయిస్తున్నట్టు సమాచారం. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణం ప్లానింగ్ లోపమా..? నిర్మాణం నాసిరకంగా జరిగిందా..? అనే విషయాలను విజిలెన్స్ అధికారులు తేల్చే అవకాశం ఉంది.

**ఉదయమే జలసౌధకు..**

ఇవాళ ఢిల్లీలో కేఆర్ఎంబీ(కృష్ణారివర్ మేనేజ్ మెంట్ బోర్డు) సమావేశం ఉంది. ఆ సమావేశానికి రాష్ట్రం నుంచి అధికారులు హాజరు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఉదయమే విజిలెన్స్ అధికారులు జలసౌధలోని రెండు, నాలుగు అంతస్థుల్లో ఉన్న ఈ ఎన్సీ ఆఫీసు, అనుబంధ కార్యాలయాల్లో తనిఖీలకు ఉపక్రమించింది. దీంతో ఈఎన్సీ మురళీధర్ రావుతోపాటు మిగతా అధికారులు ఆఫీసుల్లోనే ఉండిపోయారు. ఈఎన్సీగా మురళీధర్ రావు టర్మ్ లోనే కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సీతారామ లాంటి పెద్ద ప్రాజెక్టుల నిర్మాణం సాగింది. ఈ సమయంలో కొంత కాలం ఇరిగేషన్ కార్యదర్శిగా కొంత కాలం రజత్ కుమార్ వ్యవహరించారు. ఆయన ఉద్యోగ విరమణ పొందిన తర్వాత ఆ బాధ్యతలను స్మితా సబర్వాల్ చూశారు. విజిలెన్స్ తనిఖీల్లో ఏం బయటపడుతుందోననే టెన్షన్ ఇరిగేషన్ అధికారుల్లో పట్టుకుంది.

# ఫార్ములా ఈ-రేస్‌తో ఎలాంటి ప్రయోజనం లేదు

హైదరాబాద్ :ఫార్ములా ఈ-రేస్‌తో రాష్ట్రానికి వచ్చే ప్రయోజనం ఏమీ లేదని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఫార్ములా ఈ-రేస్‌పై మాజీ మంత్రులు, బీఆర్ఎస్ నేతలు చేసిన ఆరోపణలను తిప్పికొట్టారు. ఫార్ములా ఈ-రేస్ గురించి ప్రజలకు వాస్తవాలు తెలియాల్సి ఉందన్నారు. సెక్రటేరియట్ బిజినెస్ రూల్స్ ప్రకారం ఫార్ములా ఈ-రేస్‌కు అనుమతి లేదన్నారు. వాళ్లెవరో హైదరాబాద్‌కు వచ్చి... వెళ్లడానికి రూ.100 కోట్లు కట్టాలా? అని ప్రశ్నించారు. ఇది బిజినెస్ రూల్స్‌కు భిన్నమైనదన్నారు.ప్రతి పైసా రాష్ట్ర ప్రజల అవసరాల కోసం ఖర్చు చేస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టిందని ఆరోపించారు. ఫార్ములా ఈ రేస్‌పై మాజీ మంత్రులు అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈ-రేస్ విషయంలో తమ ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోలేదని... ఈ-రేస్ వెనక్కి వెళ్లడంతో నష్టమని విమర్శలు చేస్తున్నారని.. కానీ అది వెనక్కి వెళ్లడంలో మనకు వచ్చిన నష్టమేమీ లేదన్నారు. ఓ కంపెనీ టిక్కెట్లు అమ్ముకొని లబ్ధి పొందిందని... ఇందులో ముగ్గురు వాటాదారులు ఉన్నారన్నారు.

## ధరణి సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం

- మొదటి పేజీ తరువాయి

వస్తున్న అత్యధిక ఫిర్యాదుల్లో ధరణికి సంబంధించినవే ఎక్కువగా ఉంటున్నాయి. ప్రతీ గ్రామం నుంచి ధరణి బాధితులు తప్పకుండా ఉంటున్నారు. ధరణి పోర్టల్ వల్ల చాలా మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రేవంత్ రెడ్డి కూడా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ధరణి పోర్టల్ ను రద్దు చేస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే..ఈ క్రమంలోనే పోర్టల్ అధ్యయనానికి ధరణిలోపాలపై కమిటీని వేశారు రేవంత్.

## 'సీఎం' కంటే కేసీఆరే పవర్‌ఫుల్

రానున్న రోజుల్లో కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఎలా ఉంటుందో ఊహించుకోండి... సీఎం అనే రెండక్షరాల కంటే కేసీఆర్ అనే మూడు అక్షరాలే పవర్ ఫుల్ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం లోక్ సభ నియోజకవర్గ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... మనమంతా తెలంగాణ ఉద్యమం సమయంలో గట్టిగా పోరాడిన వాళ్లమేనని.. అసెంబ్లీ సమావేశాల్లోను

మన పోరాట పటిమను చూపించామన్నారు. ఇక ముందుముందు కేసీఆర్ సభకు వస్తే ఎలా ఉంటుందో ఊహించుకోండి అన్నారు. కేసీఆర్ ఫిబ్రవరిలో ప్రజల మధ్యకు వస్తున్నారన్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల సమీక్షల తర్వాత అసెంబ్లీల వారీగా సమీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. త్వరలో రాష్ట్ర, జిల్లాస్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇక ముందు ప్రతి మూడు నెలలకోసారి అన్ని కమిటీల సమావేశాలు ఉంటాయన్నారు.

ఖమ్మంలో అందరం కలిసి ముందుకు సాగుదామని... లోక్ సభ సీటును తప్పనిసరిగా గెలుచుకోవాల్సిందే అన్నారు. తెలంగాణ గళం... బలం బీఆర్ఎస్ మాత్రమే అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మనం 39 సీట్లలో గెలిచామని... 11 స్థానాల్లో అతి తక్కువ మెజార్టీతో ఓడిపోయామన్నారు. మరికొన్ని స్థానాలలో ఓటమికి వివిధ కారణాలు ఉన్నాయని చెప్పారు. అన్నింటినీ సమీక్షించుకొని ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. వచ్చిన మరుసటి రోజునే హామీలు అమలు చేస్తామన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నెల రోజులు దాటిన

అమలు చేయడం లేదని విమర్శించారు. అధికార పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. 1989లో అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్టీఆర్‌ను తిరస్కరించిన ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారని.. కానీ అప్పుడు ఏడాదిన్నర లోపే కాంగ్రెస్ ప్రజల ఆదరణను కోల్పోయిందని.. అందుకే అప్పుడు లోక్ సభ ఎన్నికల్లో ఘోర పరాజయం పొందిందన్నారు. ఇప్పుడు కూడా అదే పరిస్థితి నెలకొందన్నారు.

## హైదరాబాద్‌లో నడిరోడ్డుపై ఆర్టీసీ బస్సులో ప్రీ-వెడ్డింగ్ షూట్...

**నెట్టింట వైరల్‌గా మారిన ప్రీ-వెడ్డింగ్ షూట్ వీడియో**

**ట్రాఫిక్‌లో ఆగి ఉన్న బస్సులో నుంచి దిగుతూ షూట్**

**ఆగ్రహం వ్యక్తం చేస్తున్న నెటిజన్లు**



ఇప్పుడు పెళ్లంటే చాలు... ప్రీవెడ్డింగ్ షూట్ కోసం ఎగబడుతున్నారు. ఇలా ముహూర్తం పెట్టుకోవడమే ఆలస్యం... అలా ప్రీ-వెడ్డింగ్ షూట్ కోసం జంటలు రెడీ అవుతున్నాయి. తమకు నచ్చిన ప్రాంతాలకు వెళ్లి షూట్ చేయించుకొని... పెళ్లిలో ఈ ప్రీ-వెడ్డింగ్ షూట్ వీడియోను ప్రదర్శిస్తున్నారు. జంటలు తమ తమ అభిరుచులకు అనుగుణంగా ప్రాంతాలను ఎంచుకుంటే... ఫోటో గ్రాఫర్ తన క్రియేటివిటికి పదును పెట్టి వీడియోను సిద్ధం చేస్తున్నాడు. హైదరాబాద్‌లో ఓ జంట ఏకంగా ఆర్టీసీ బస్సులో ప్రీ-వెడ్డింగ్ షూట్ జరుపుకుంది. ట్రాఫిక్‌లో ఓ బస్సు ఆగి ఉన్న సమయంలో ఓ జంట ప్రీ-వెడ్డింగ్ షూట్ జరుపుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. యువతి బస్సులో నుంచి దిగుతున్నట్లుగా.. అబ్బాయి వెనుక నుంచి వస్తున్నట్లుగా వీడియో ఉంది. ఆ తర్వాత రోడ్లపై కూడా షూట్ చేశారు. ఈ వీడియోపై చాలామంది నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టీఎస్ఆర్టీసీని ట్యాగ్ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ట్రాఫిక్‌లో నడిరోడ్డుపై నిలిచిన బస్సు వద్ద షూటింగ్ చేయడాన్ని చాలామంది తప్పుబడుతున్నారు.

# కేంద్ర ప్రభుత్వం పతకాలు ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలి అని గ్రామ గ్రామాన వికసిత్ భారత సంకల్ప యాత్ర





**సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజ్ జనవరి 9.** యాదాద్రి భువనగిరి జిల్లా ఎందుకు. వలిగొండ మండలంలోని సంగం గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించడం జరిగింది. హెల్త్ డిపార్ట్మెంట్, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్, బ్యాంకింగ్ డిపార్ట్మెంట్ సంబంధించిన అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. వీటి ద్వారా ప్రజలకు అవసరమైన ఉపయోగకరమైన కేంద్ర పథకాల గురించి ప్రోగ్రాం నోడల్ అధికారి శ్రీమతి మౌనిక %వాదీ×% వలిగొండ వారు వివరించారు, ఈరోజు మోడీ గారి వర్చువల్ ప్రోగ్రాం కూడా ప్రజలు వీక్షించి, తదనంతరం వ్యవసాయ క్షేత్రం దగ్గర డ్రోన్లు పనిచేసే విధానం గురించి రైతులకు వివరించి దీని సబ్సిడీ గురించి మరియు గ్రామానికి దగ్గరలో ఉన్న పొలంలో దాని రాయల్ రన్ ను రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కీసరి రాంరెడ్డి ,సంకల్ప యాత్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాచకొండ కృష్ణ, గంగాపురంరాజేశ్వరి రవి వార్డు మెంబర్, మాజీ ఉపసర్పంచ్ పద్మ లాలయ్య. అంగన్వాడీ టీచర్ ప్రేమలత, ఏఎన్ఎం రాజేశ్వరి, జంగమ్మ, జ్యోతి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మంద నరసింహ, జిల్లా%శీఎ౩% కార్యవర్గ సభ్యులు కందుల తానిషా, బాజపా మండల ప్రధాన కార్యదర్శి వెలిమినేటి వెంకటేష్, భాస్కర్ గౌడ్ మండల ఉపాధ్యక్షులు, బూతు అధ్యక్షులు తాడూరి మహేందర్ గంగాపురం నరేష్ ఉండాడి జంగయ్య చెక్క ఇస్తారి వివిధ పార్టీల నాయకులు మహిళలు రైతులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో రాములవారికి అతిపీతిపాత్రమైన ప్రసాదం ఇప్ప పువ్వు.

- ఐటిడిప ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 09,**
పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజన రైతులు వ్యవసాయంతో పాటు సీజనల్ పరంగా వచ్చే ఇప్పపువ్వు సేకరణను కూడా సేకరించుకొని ఆర్థికంగా స్వాలంబన దిశగా అడుగులు వేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు.
మంగళవారం నాడు ఐటీడీఏ ఆవరణలో ఖాళీగా ఉన్న ప్రదేశాలలో ఇప్పపువ్వు మొక్కలను యూనిట్ అధికారుల సమక్షంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖండాంతరాల లో పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న భద్రాచలంలో రాములవారికి అతిపీతిపాత్రమైన ప్రసాదం ఇప్ప పువ్వు అని, రాములవారికి ఇప్ప పువ్వు అంటే చాలా ఇష్టమని రాముల వారి ప్రసాదాల లో తప్పనిసరిగా ఇప్పపువ్వు కలుస్తుందని అన్నారు. అటువంటి మహిమగల ఇప్పపువ్వును మూడు నెలల సీజనల్ టైం లో గిరిజనులు సేకరించి, ఆర్థికంగా బలోపేతం కావడానికి ఇప్పపువ్వు మొక్కలను తన వంతు సహకారంగా పంపిణీ చేయడానికి పూనుకున్నానని, ప్రస్తుతం అటవీశాఖ వారి సహకారంతో 2500 మొక్కలను సేకరించి గిరిజనులకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.
గిరిజన రైతులు తాము చేసుకునే వ్యవసాయంతో పాటు పొలం గట్ల పైన ఖాళీగా ఉన్న ప్రదేశాలలో మరియు నర్సరీల లో ఇప్ప పువ్వుకు సంబంధించిన మొక్కలను పెంచి అంతరించిపోతున్న ఇప్పపువ్వు సంపదను వృద్ధి లోకి తేవాలని, అలాగే ఇప్పపువు వలన కలిగే ప్రయోజనాలు లాభాలు గురించి గిరిజనులకు బాగా అవగాహన కలిగి ఉన్నందున గిరిజనులు ఇప్ప పువ్వును సేకరించి జీసిసికి అమ్మి ఆర్థికంగా బలోపేతం కావాలని అన్నారు. ప్రస్తుతం ఐటీడీఏ కార్యాలయంలో నాటిన ఇప్పపువ్వు మొక్కలను సంరక్షించడానికి సిబ్బందిని నియమించినట్లు అన్నారు.
ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్ఓ సురేష్ బాబు, ఏసీఎంఓ రమణయ్య ,ఏడి అగ్రికల్చర్ భాస్కర్ ,ఏటీడీవో నర్సింగరావు, మేనేజర్ ఆదినారాయణ ,ఐటీడీఏలోని వివిధ విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్ సమీక్ష సమావేశం లో పాల్గొన్న సండ్ర.




**సికె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** మంగళవారం తెలంగాణ భవన్ లో జరుగుతున్న ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ సమీక్షా సమావేశంలో సండ్ర వెంకటవీరయ్య పాల్గొనడం జరిగింది.
ఈ సమావేశంలో వీరితోపాటుగా వల్లభనేని పవన్, రఘు, రాజు నియోజకర్గస్థాయిలో వివిధ హోదాలలో వున్న బీఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో బుగ్గ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 09,** సింగరేణి సేవ సమితి మరియు సింగరేణి వైద్య, ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో మణుగూరు మండల పరిధిలోని బుగ్గ గిరిజన గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు మంగళవారం నాడు సింగరేణి ఉచిత వైద్య శిభిరం నిర్వహించబడినది. ఈ సందర్భంగా సింగరేణి ఏరియా హాస్పిటల్ డాక్టర్ ఎస్ రవి కుమార్ గ్రామస్తులతో మాట్లాడుతూ... సింగరేణి యాజమాన్యం తమ వంతు సామాజిక బాధ్యతగా ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామాలతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అండిచడం జరుగుతుంది. ఈ క్రమంలో భాగంగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ఆదేశం మేరకు మణుగూరు ఏరియా బుగ్గ గ్రామం నందు మంగళవారం నాడు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో స్త్రీ, పురుషులు, వృద్ధులు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు కలిపి మొత్తం 65 మంది వైద్య సేవలు అందుకోవడం విశేషం. ఈ వైద్య శిభీరంలో సాధారణ సీజనల్ వ్యాధులతో పాటు బిపి, షుగర్ వ్యాదిగ్రస్తులను పరీక్షించి ఆయా వ్యాధుల నివారణకు ఉచితంగా మందులు అందజేయడం జరిగింది. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎంతాగానో ప్రబలుతున్నాయి. వాటి నుంచి కాపాడుకోవడానికి గాను ప్రజలందరు ఇంటా బయట పరిశుభ్రతను పాటించాలి. ఏదైనా ఆహారం తీసుకున్న ప్రతి సారి తప్పనిసరిగా చేతులను శుభ్రపర్చుకోవాలి. టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వంటి విష జ్వరాలు దోమల వల్ల సోకుతాయి కాబట్టి పరిశుభ్రత పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్పందన సింగరేణి ఆసుపత్రి స్టాఫ్ నర్స్ వనజ. ఆసుపత్రి సిబ్బంది కృష్ణవేణి, కే శ్రీకాంత్, సేవ సమితి కో ఆర్డినేటర్ వెంకట మారేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సి, ఎండి బలరాం కు శుభాకాంక్షలు తెలిపిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 09,** సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టరుగా నూతనంగా భాద్యతలు చేపట్టిన బలరాం కు కొత్తగూడెం ఎమ్మెల్యే, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కూనంనేని సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం కొత్తగూడెంలో బలరాంకు పుష్ప గుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన భూగర్భ గనుల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించి కోల్ బెల్ట్ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని, బొగ్గు ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి సింగరేణి ప్రాంతాలను అభివృద్ధి చేయాలనీ కోరారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీ గా అధికార యంత్రంగానికి సంపూర్ణ సహకారాలు అందిస్తామని, కార్మికుల సంక్షేమం, సమస్యల పరిస్కారం కోసం సమిష్టిగా కృషి చేద్దామని సూచించారు. కార్మికుల సంక్షేమం, సొంతింటి నిర్మాణం కొరకు ప్రణాళికలు చేయాలని, కొత్తగూడెం అభివృద్ధికి పాటుపడాలని కోరారు. కూనంనేని తో పాటుగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ కొత్తగూడెం బ్రాంచ్ నాయకులు వంగ వెంకట్ రమణమూర్తి శుభాకాంక్షలు తెలిపారు.

# ఉల్లాసంగా.. ఉత్సాహంగా...!

- అపురూపం గిరి బిడ్డల విజ్ఞాన ప్రదర్శనలు
- ఆకట్టుకున్న బాల బాలికల ఆటపాట
- రెండో రోజు కొనసాగిన ఇగ్నైట్ ఫెస్ట్

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 09,** ఆలోచన రేకెత్తించే విజ్ఞాన ప్రదర్శనలు...! అబ్బురపరిచే కళా సవ్వడి...! వీరు పిల్లలా...?! లేక పిడుగులా సంభ్రమాశ్చర్యం...! భళా గిరి బిడ్డలు...! భద్రాచలం గిరిజన గురుకులం విద్యాసంస్థలో గిరి బిడ్డల పెస్ట్.. ఆ బాల గోపాలన్నీ మరిపిస్తోంది. ఇందుకు సంబంధించి వివరాలు....
భద్రాచలం గిరిజన గురుకుల విద్యాసంస్థలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ స్టేట్ ఇగ్నైట్ ఫెస్ట్ ఇతోస్ ప్రోగ్రాం రెండవ రోజు మంగళవారం కూడా ఉల్లాసంగా ఉత్సాహంగా సాగింది. తెలంగాణ రాష్ట్రం నుంచి 33 జిల్లాలకు చెందిన 1500 మంది బాల బాలికలు ఈ ఇగ్నైట్ ప్రోగ్రాంలో పాల్గొంటున్నారు. యూత్ పార్లమెంటు, యుఎన్ఓ, ఫ్లోర్ ఆర్ట్, స్పెల్ బి,ఫ్యాషన్ షో, వ్యాసరచన, వక్తృత్వ, స్పాట్ డ్రాయింగ్, వీడియో మేకింగ్, స్టోరీ టెల్లింగ్, సైన్స్ ఫెయిర్, పాటల పోటీ, గ్రూప్ డాన్స్ తదితర 28 అంశాల్లో పోటీలు నిర్వహిస్తుండగా బాల బాలికలు అత్యంత ఉత్సాహంగా పాల్గొంటున్నారు.
గెలుపొందిన బాలబాలికలకు పారితోషికంతో పాటు, ప్రశంసా పత్రం, ట్రోఫీలు అందజేస్తున్నారు. ప్రతి పోటీ రసవత్తరంగా సాగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రీజియన్ లో నిర్వహించిన ఇగ్నేట్ ఫెస్ట్ లో పాల్గొని గెలుపొందిన బాల బాలికలు ఈ స్టేట్ మీట్ లో పాల్గొంటూ ఉండటంతో.. ప్రతి పోటీ ఆసక్తికరంగా సాగుతోంది. ప్రధానంగా యూత్ పార్లమెంట్, యు ఎన్ ఓ సెట్టింగ్, బాలబాలికల ప్రదర్శిస్తున్న తీరు అపురూపంగా ఉంటుంది. నిజంగా ఇది పార్లమెంటు, ఐక్య రాజ్యసమితి కార్యాలయాల సమావేశ ప్రాంగణాల..?! అని ఆశ్చర్యపరిచేలా బాలబాలికల ప్రదర్శనలు ఉంటున్నాయి. పట్టణంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలకు చెందిన బాల బాలికలు ఈ ఇగ్నైట్ ఫెస్ట్ లో పాల్గొని, గిరి బిడ్డలు ప్రదర్శిస్తున్న విద్యా వైజ్ఞానిక, సాంస్కృతిక అంశాలను పరిశీలిస్తూ హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

**ఇగ్నైట్ విజ్ఞానాన్ని పంచుతుంది :**
ఎం. శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ సెక్రటరీ ఏ సీ ఏ డి ..
భద్రాచలం గిరిజన గురుకులంలో నిర్వహిస్తున్న ఇగ్నైట్ ఫెస్ట్ ఇతోష్ గిరి బిడ్డలకు ఎంతగానో విజ్ఞానం పంచుతోందని గిరిజన గురుకులాల డిప్యూటీ సెక్రటరీ ఏ సీ ఏ డి ఎం. శ్రీనివాసరెడ్డి అభిప్రాయపడ్డారు. ఇగ్నైట్ పేస్ట్ లో రెండవ రోజు మంగళవారం జరిగిన వివిధ అంశాలకు సంబంధించిన పోటీలను స్వయంగా పరిశీలించి అనంతరం మాట్లాడారు. మొత్తం 28 అంశాల్లో బాలబాలికలు పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ ఇగ్నైట్ ఫెస్ట్ వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి తరలివచ్చిన బాలబాలికలకు మర్చిపోలేని వేడుకని తెలిపారు. ఇటువంటి పోటీల్లో పాల్గొనడం ద్వారా బాలబాలికల్లో మరింత సృజనాత్మక శక్తి పెంపొందుతుందన్నారు. విద్యతోపాటు గిరి బిడ్డలు అన్ని రంగాల్లో రాణించాలంటే... ప్రతి అంశంపై దృష్టి సారించి ముందుకు సాగాలని కోరారు. సాధన చేస్తే సాధించలేనిది ఏమీ లేదని వెల్లడించారు.

**విజయవంతంగా ఇగ్నైట్ ఫెస్ట్**
ఎస్ శ్రీనివాస కుమార్, ఓఎస్డీ ఏ సీ ఏ డి గిరిజన గురుకులాలు
భద్రాచలం గిరిజన గురుకులంలో నిర్వహిస్తున్న ఇగ్నైట్ ఫెస్ట్ విజయవంతంగా సాగుతోందని గిరిజన గురుకులాల ఓఎస్డి ఎస్ శ్రీనివాస కుమార్ తెలిపారు. రెండవ రోజు కొనసాగిన ఇగ్నైట్ ఫెస్ట్ ప్రోగ్రామ్ ని స్వయంగా పరిశీలించిన ఆయన అనంతరం మాట్లాడారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాల బాలికలకు, స్టాఫ్ కు భోజన, వసతి సౌకర్యం కల్పించి ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ ఇగ్నైట్ ఫెస్ట్ లో ఉల్లాసంగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటున్నారని, వారు అనేక అంశాల్లో అవగాహన పొందుతున్నారని తెలిపారు. చిన్నప్పటినుంచే గెలవాలనే తపన వారికి ఇప్పటినుంచే అలవడుతోందని వెల్లడించారు. ఇటువంటి పోటీలు విద్యార్థుల మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయి అన్నారు. సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో పోటీలు సాగుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో...గిరిజన గురుకులాల ఓఎస్డి, సీఈ ఎస్ సుమలత ,భద్రాచలం ఐటిడిఏ గిరిజన గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి తుమికి వెంకటేశ్వర రాజు , వరంగల్ ఆర్ సి ఓ డి ఎస్ వెంకన్న , మహబూబ్ నగర్ ఆర్ సి ఓ కే నాగార్జున , మహబూబాబాద్ ఆర్ సి ఓ పి అగస్టీన్ , నల్గొండ ఆర్ సి ఓ కే లక్ష్మయ్య ,అదిలాబాద్ ఆర్ సి ఓ వి గంగాధర్ , మెదక్ ఆర్ సి ఓ సంపత్ కుమార్ , భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు, వివిధ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్స్, స్టాఫ్, బాల, బాలికలు తదితరులు పాల్గొన్నారు.



# నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి వక్తృత్వ పోటీలు



**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 09:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి జిల్లా కేంద్రంలోని %జూచీ=% ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం, భారత ప్రభుత్వం నల్గొండ ఆధ్వర్యంలో "మై భారత్- "వికసిత్ భారత్ -2047" అనే అంశంపై కళాశాల విధ్యార్థులకు వక్తృత్వ పోటీలు మంగళవారం నిర్వహించారు. విజేతలుగా ముగ్గురిని ఎంపిక చేశారు. వీరిలో ప్రథమ బహుమతి విజేతగా అఫ్రాన్ అఫ్రిద్ నిలిచారు. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో అఫ్రాన్ అఫ్రిద్ పాల్గొంటారని నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి ప్రవీణ్ సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో %జూచీ=% ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పాపిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ జిల్లా స్థాయిలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్ అందజేస్తామని ,జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి రాష్ట్ర స్థాయిలో పాల్గొంటారని ఆయన తెలిపారు .తెలంగాణ వ్యాప్తంగా ప్రతి జిల్లా నుంచి ఒకరు చొప్పున మెత్తం 33 విద్యార్థులు, యువకులు పోటీలలో పాల్గొంటారని ఆయన అన్నారు.రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి గెలుపొందిన వారికి లక్ష రూపాయలు,రెండవ స్థానంలో ఉన్న వారికి యాభై వేల రూపాయలు,మూడవ స్థానంలో ఉన్న ఇద్దరికీ ఒక్కొక్కరికి ఇరవై ఐదు వేల రూపాయల చొప్పున నగదు బహుమతి లభిస్తుందని ఆయన అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయిలో వక్తృత్వ పోటీలలో ద్వితీయ బహుమతిని సైదా సమీహ, తృతీయ బహుమతిని స్నేహాభాను లు గెలుచుకున్నారు. కన్సోలేషన్ బహుమతిని కుమారి శివాణి కైవసం చేసుకున్నారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ సర్టిఫికెట్లు అందజేసి,అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండ నాయక్, కరుణ్, అంబేద్కర్, ఆంజనేయులు, మురళి, భవాని, భార్గవి, సంపత్ , సామాజిక ఉద్యమ నాయకులు కొదారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేమన పద్య పఠన పోటీలలో టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ.



**సి కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** వేమన ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వేమన జయంతి సందర్భంగా నిర్వహించిన వేమన పద్య పఠన పోటీలలో స్థానిక సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థి కొట్టే మౌనిషా ప్రధమ బహుమతిని, చిన్నంశెట్టి లాస్య ద్వితీయ బహుమతిని, మహమ్మద్ సానియా తృతీయ బహుమతిని సాధించి మెడల్స్, బుక్స్, సర్టిఫికెట్స్ను అందుకోవడం జరిగింది.
అదేవిధంగా నక్క జోశ్విత్ చరణ్, అడపా శాంతి ప్రియ, మాగసాని పవిత్ర, దండమూడి ష%శీ%దేశ్వరి, చింతకింద హేమ సుహాసిని, మహమ్మద్ మారూఫ్, మహమ్మద్ జునైరా మెహ్నా లు కు కన్సోలేషన్ బహుమతులు సాధించడం జరిగింది. వేమన పద్య పటన పోటీలలో విజయం సాధించిన విజేతలకు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మధుసూదన్ రాజు చేతుల మీదగా బహుమతులు ప్రధాన ఉత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు , ప్రిన్సిపాల్ పులి అరుణ, స్కూల్ ఇంచార్జ్ శంకర్, తెలుగు టీచర్స్ భవాని, గంగ దేవి లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జానపద కళాకారులచే మంత్రులు "జూపల్లి, పొన్నం" లకు ఆత్మీయ సన్మానం





- రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:** తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మంగళవారం ఘనంగా సత్కరించింది రవీంద్ర భారతీలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, సారిపల్లి కొండలరావు ఫౌండేషన్ సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆద్వర్యంలో ఈ ఆత్మీయ సత్కారం చేశారు అంతకుముందు తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన కళాకారులు ప్రదర్శించిన కళారూపాలు ప్రజలకు మంత్రులకు ఆకట్టుకున్నాయి

**ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ**

- సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాము
- మాటల బంగారు తెలంగాణ కాదు నిజమైన తెలంగాణ ను నిర్మించుకుందాం
- కొత్త ప్రభుత్వం ఏర్పడి నెల దాటకముందే బీఆర్ఎస్ నేతలు ఇష్టారీతిన మాట్లాడుతున్నారు
- 7 లక్షల కోట్ల అప్పులు బీఆర్ఎస్ పుణ్యమే
- మీరు చేసిన ఘనకార్యం వల్లే తెలంగాణ అప్పులపాలైంది
- మీ బీఆర్ఎస్ పాలనలో ప్రజల ఆకాంక్షలు, అమరవీరుల ఆశయాలు నెరవేరలేదు
- కాంగ్రెస్ పార్టీతోనే ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని, అభివృద్ధి సాధ్యమని మాకు అధికారం కట్టబెట్టారు
- ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతాము
- కవులు, కళాకారులు తెలంగాణ ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించారు
- యావత్ తెలంగాణ సమాజాన్ని సంఘటితం చేసింది కళాకారులే
- ఉద్యమ సమయంలో కవులు, కళాకారులు, రచయితలే నాకు స్ఫూర్తినిచ్చారు
- వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది
- పర్యాటక అభివృద్ధిలో కళాకారులను కూడా భాగస్వాములను చేస్తాం
- నిరాశ నిస్పృహలకు లోను కావలసిన అవసం లేదు సీఎం రేవంత్ రెడ్డి న్యాయం చేస్తారు
- 5 వేలకు పైగా కళాకారులు ఉంటే గత ప్రభుత్వంలో 2 వేల మందికి మాత్రమే ఫెన్షన్ ఇచ్చారు
- సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి మీ సమస్యలు తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తాను
- అర్హులైన కళాకారులందరికీ దివ్యాంగులతో సమానంగా 6 వేల పెన్షన్ ఇచ్చే అంశాన్ని సీఎంతో చర్చిస్తాను
- అంటూ రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గత ప్రభుత్వ తీరును ఖండిస్తూ మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, సాయిత్య అకాడమీ కార్యదర్శి బాలచారి, యావ కళావాహిని సారిపల్లి కొండల్ రావు, తెలంగాణ జానపద కళాకారుల రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సుంచు లింగయ్య, తదితరులు పాల్గొన్నారు

## పార్లమెంటు సార్వత్రిక సమన్వయ సమావేశానికి జూలూరుపాడు మండల నాయకులు




**సీకే న్యూస్ ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్:** హైదరాబాద్ తెలంగాణ భవన్ నందు పార్లమెంట్ సార్వత్రిక సమన్వయ సమావేశంలో వైరా మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్ తెలంగాణ మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి రాజ్యసభ సభ్యులు

వ్రుద్దిరాజు రవిచంద్రా సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వేంకట్ వీరయ్య గార్కి కలిసి పలు సమస్యలపై వివరించారు ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు యల్లంకీ సత్యనారాయణ మాజీ బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు చావా వెంకట్ రామారావు నాయకులు సాయిల నాగేశ్వరరావు నిమ్మటూరి కనకయ్య బీఆర్ఎస్ పార్టీ మీడియా కోర్డినేటర్ మళోత్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజు నీ మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న



**సీకే న్యూస్ ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నూతనంగ నియమించబడిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గారిని కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభకాంక్షలు తెలియజేయడం జరిగింది అలాగే గతం లో వారు అడిషనల్ ఎస్పీ గా ఉన్న సమయంలో వారు అందించిన సేవలను గుర్తుచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంథోటి పాల్ గారు, అర్జున్ రావు గారు, మాజీ సింగరేణి జి.ఎం ఆనంధరావు గారు,జిల్లా మహిళా కార్యదర్శి దివ్య గారు, సుజాతనగర్ మండల మహిళా అధ్యక్షురాలు సుజాత గారు,ఎస్సీసెల్ నాయకులు ప్రసాద్, కుమార్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు అంతోటి రాజు, ఆశు అస్లాం, తధితర నాయకులు పాల్గొన్నారు.

## MRPS యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గా ఎన్నికైన దుబ్బ రామకృష్ణ మాదిగ



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 9.** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవనం లో %ంఎ% రిజర్వేషన్ల వరీకరణ సాధన కొరకై %వీాౌా% మరియు అనుబంధ సంఘాల జిల్లా స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశనికి ముఖ్య అతిధి గా %వీాౌా% తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ గారు పాల్గొని జిల్లా నూతన కమిటి %వీాౌా% జిల్లా అధ్యక్షులు గా దుబ్బ రామకృష్ణ మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగా స్వామి మాదిగ జిల్లా కార్యదర్శి కుశంగాల కుమార్ మాదిగ జిల్లా ఉపధ్యక్షులుగా పోతులూరి యాదగిరి మాదిగ

గుడెపు మధు మాదిగ గార్లను జిల్లా కమిటి సమావేశంలో ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఉపేందర్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ చతిస్గడ్ రాష్ట్ర ఇంచార్జ్ నవీన్ చారి గారు వీళ్ళ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ వేసి నూతన కమిటీ ఎన్నికైన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడిగా మారగోని. శ్రీనివాస్ గౌడ్ .



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 9.** యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడిగా మారగోని శ్రీనివాస గౌడ్ ను రాష్ట్ర కమిటీ చైర్మన్ చీమ. శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు. సంగిశెట్టి క్రిస్టఫర్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మారగోని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ. నా మీద నమ్మకంతో మండల అధ్యక్షుడిగా ఎంపిక చేసినందుకు రాష్ట్ర చైర్మన్. చీమ శ్రీనివాస్. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ కు కృతజ్ఞతలు తెలిపారు మండలంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరంను పటిష్టం చేసి ఉద్యమకారుల హక్కుల కోసం పనిచేస్తానని ఆయన అన్నారు

## కాఫెడ్ స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో మారుమూల గిరిజన ప్రాంతా నిత్యావసర వస్తువులు పంపిణి







**సీకే న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండల ప్రతినిధి ప్రశాంత్.జనవరి09.** ములుగు జిల్లా నూగూర్ వెంకటాపురం మండలంలోని తిప్పాపురం పంచాయతీ పరిధిలో ఉన్న కొత్త గుంపు గ్రామంలో కాఫెడ్ స్వచ్చంద సంస్థ వారు ఆదివాసీ ముప్పై కుటుంబాలకు 5 కేజీల బియ్యం, దుప్పట్లు, ఆరోగ్యానికి సంబందించిన బ్లీచింగ్ పౌడర్, ఒక కేజీ కొబ్బరి నూనె, ఒక కేజీ పసుపు, ఇంట్లో కావలిసిన వస్తువులు పంపిణి చేశారు. మా కొత్త గుంపు గ్రామానికి వచ్చి ఈ సహాయం అందించిన కేఫెడ్ సంస్థ డైరెక్టర్ కి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి కాఫెడ్ సంస్థ డైరెక్టర్ లూర్ద్ రాజు, తిప్పాపురం సర్పంచ్ బాడిస సత్యం, వెంకటాపురం మండల కోఆర్డినేటర్ హనుమంత్, వాజేడు మండల కోఆర్డినేటర్ కామేష్, యానిమేటర్లు ప్రశాంత్, నరేష్, భాస్కర్, ఇందిర, పద్మ, ఉష, సుజల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా కమిటీ రద్దు..

**త్వరలో నూతన కమిటీ ఎన్నిక**

**ఏ ఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్**



**సీకే న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండల ప్రతినిధి ప్రశాంత్జనవరి09.** ములుగు జిల్లా నూగూర్ వెంకటాపురం మండల కేంద్రంలో మంగళవారం ఆదివాసీ సంక్షేమ పరిషత్ కార్యాలయంలో అత్యవసర సమావేశం తాటి నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఆదివాసీ సంక్షేమ పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్ మాట్లాడుతూ, ఆదివాసీ సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా పాత కమిటీని మంగళవారం రద్దు చేసినట్లు ప్రజలకు తెలిపారు. త్వరలోనే నూతన జిల్లా కమిటీని ఏర్పాటు చేస్తామని తెలియజేసారు .రాష్ట్రం లోని అన్ని మండల, డివిజన్, జిల్లా,కమిటీలను ఎన్నుకో నున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీ హక్కులు, చట్టాలు, ఎల్ టీఆరు. 1/70,పెసా అటవీ హక్కుల చట్టాల అమలు కోసం ఉద్యమించడానికి ఆదివాసీలు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో తాటి నాగరాజు, బొగ్గుల రవి,శ్యామల ప్రసాద్,శ్యామల వెంకటేశ్వర్లు,కోరం ప్రసాద్, బొగ్గుల సమ్మయ్య,ఉయిక గోపి, శ్యామల వంశీ,ఇర్ప రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలంపల్లి పాస్టర్ జాన్ పాల్.గారికి.పుట్టినరోజు శుభాకాంక్షలు





**సీకే న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ జనవర 09** :చేగుంట మండల్ పోలంపల్లి గ్రామంలో ప్రభువైన ఏసుక్రీస్తు నామములో సీయోను ప్రార్ధన మందిర కాపారి పాస్టర్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్న వారు సీయోను ప్రార్ధన మందిర సంఘ సభ్యుడు కొండి శ్రీనివాస్. వారు మాట్లాడుతూ గత సంవత్సరాంతం దయా కిరీటంతో. 37. సంవత్సరాలు. దేవుని కృపతో కాచి కాపాడిన అయ్యగారిని ఈ సంవత్సరం 38వ సంవత్సరంలోనికి అడుగుపెడుతున్న వారిని నిండు 100.ఏళ్లు దేవుని కృపతో దేవుని దయతో దయా కిరీటం ధరించి వారిని వారి కుటుంబాన్ని దేవుడు దీవించును గాక ఆమెన్ ఆమెన్

## స్వామి వివేకానంద జయంత సందర్భంగా రక్తదాన శిబిరం

**సి.కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 09:** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా 12.01.2024 రోజున "శ్రీ వివేకానంద సేవా సమితి, యాదాద్రి భువనగిరి" వారి ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయంలో ఉదయం 9.00 గంటల నుండి 'రక్తదాన శిబిరం' నిర్వహిస్తున్నట్లు సమితి అధ్యక్షులు శ్రీ బాదం ప్రకాశ్ తెలిపారు. ఆసక్తి కలిగిన 18 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న వారు బండిరాజుల శంకర్, శ్రీ రామకృష్ణ విద్యాలయ ప్రిన్సిపాల్ ను 9948050608 నెంబరుకు కాల్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవలసిందిగా ఆయన కోరినారు.

## "రోడ్డు నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వాహనాలు నడిపితే

- కేసులు నమోదు చేస్తామని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ హెచ్చరించారు."




**సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గం బాదావత్ హాతిరామ్ నాయక్:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం మంగళవారం జూలూరుపాడులో ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు సెల్ ఫోన్ వాడడంతోపాటు, పెద్ద శబ్దంతో పాటలు ప్లే చేసే ట్రాక్టర్ డ్రైవర్లను ఉపేక్షించేది లేదన్నారు. డ్రైవర్లు విధిగా లైసెన్సులు కలిగి ఉండడంతోపాటు, వాహన రికార్డులు కలిగి ఉండాలన్నారు. ట్రాలీలకు వెనుక భాగంలో కచ్చితంగా రేడియం స్టిక్కర్లను అతికించుకోవాలన్నారు. ట్రాలీలకు వెనక రేడియం స్టిక్కర్లను అంటించడం వలన రాత్రి సమయంలో కొంతమేర ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. నిబంధనలు పాటించని వాహనాలను సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్ఐ పురుషోత్తం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## టెన్త్ క్లాస్ విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలి.

● విద్యార్థులు సమయాన్ని వృధా చేయకండి.



సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.పదవ తరగతి విద్యార్థులు సమయం వృధా చేయకండని కే. సత్యనారాయణ రెడ్డి సూచించారు. పెనుబల్లి మండలం వియ్యం బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను వరంగల్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ కే. సత్యనారాయణ రెడ్డి, స్టేట్ రిసోర్స్ పర్సన్ శ్రీ కే. ప్రభాకర్ రెడ్డి, మండల నోడల్ అధికారి కే. మోహన్ రావు సందర్శించారు.

పదవ తరగతి విద్యార్థులతో ఉద్దేశించి ఆర్జెడి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు రెండు నెలల సమయం మాత్రమే ఉన్నందున సమయాన్ని వృధా చేయకుండా పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. మంచి పౌష్టిక ఆహారం తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని, పరీక్షా పత్రాలపై అవగాహన కలిగి ఉండి మానసిక ప్రశాంతత కోసం కొద్ది సమయం ఆటలు ఆడాలని పలికారు. ఉదయం, సాయంత్రం వేళలలో నిర్వహించే ప్రత్యేక తరగతులకు సమయపాలన పాటిస్తూ హాజరవుతూ సబ్జెక్టు లోని సందేహాలను ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. పాఠశాల నందు నిర్వహించబడుతున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. తొలిమెట్టు కార్యక్రమం అన్ని పాఠశాలల్లో సజావుగా అమలు చేయాలని, వర్క్ బుక్స్, పిరియడ్ ప్లాన్స్ వినియోగించాలని, పాఠ్యాంశ బోధనకు అవసరమైన టి.ఎల్.ఎం. వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. సత్యనారాయణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటరీకరణ పకడ్బందీగా,వేగంగా నిర్వహించాలి....

● జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే





సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 09:ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటరీకరణ పకడ్బందీగా, వేగంగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే అధికారులను ఆదేశించారు .మంగళవార నాడు జిల్లా కలెక్టరు అడ్డగూడూరు, వలిగొండ మండల అభివృద్ధి కార్యాలయాలలో నిర్వహించ బడుతున్న అభయ హస్తం ఐదు గ్యారెంటీ పథకాలకు సంబంధించి ప్రజలు అదించిన దరఖాస్తుల కంప్యూటరీకరణ పనులను తనిఖీ చేశారు. దరఖాస్తు దారుల వివరాలు నమోదు చేసేటప్పుడు తప్పులు దొర్లకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ఏఏ పథకాలకు దరఖాస్తు చేసుకున్నారో ఆ వివరాలన్నీ నమోదు చేయాలని, గడువులోగా కంప్యూటరీకరణ పూర్తి కావాలని,దరఖాస్తుల నమోదు అనంతరం దరఖాస్తులను తిరిగి జాగ్రత్తగా భద్రపరచాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమాలలో తహశీలుదారు శ్రీనివాసరెడ్డి,మండల అభివృద్ధి అధికారులు చంద్రమౌళి, గీతారెడ్డి, ఎంపిఓలు ప్రేమలత, కేదారీశ్వర్, తదితరులు ఉన్నారు.

## పేద ప్రజలకు అండగా నిలుస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

సి.ఎం.ఆర్.ఎఫ్ ద్వారా రెండు లక్షలు ఆర్థిక సహాయం



మంథని (సి కే న్యూస్) జనవరి 09 :పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం మంథని మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన తాల్లపల్లి శంకరమ్మ మెదడుకి సంబంధించిన వ్యాధితో హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి తెలుపగానే స్పందించిన మంత్రి వెంటనే సి.ఎం.ఆర్.ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రెండు లక్షల రూపాయలకు ఎల్.ఓ.సి మంజూరు చేయించి కుటుంబ సభ్యులకు ఈ రోజు హైదరాబాదులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. కష్ట కాలలో రెండు లక్షల రూపాయలు మంజూరు చేయించి అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబుకి శంకరమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# మాతా శిశు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి....

జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 09:మాతా శిశు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే వైద్యాధికారులకు సూచించారు.మంగళవారం నాడు జిల్లా కలెక్టరు అడ్డగూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవల వివరాలను పరిశీలించారు. మాతాశిశు ఆరోగ్య సేవలను అడిగి తెలుసుకున్నారు.వైద్య సేవలను మరింతగా మెరుగుపరచుకోవాలని,ఓపీ ల సంఖ్య పెరగాలని,ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీలు పెరిగేలా క్షేత్రస్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని, డెలివరి అయిన తరువాత కూడా వారి ఇంటికి వెళ్లి తల్లి బిడ్డల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని, బిపి షుగర్ పేషెంట్లకు ప్రతి నెలా సకాలంలో మందులు అందించాలని తెలిపారు.అంతకు ముందు జిల్లా కలెక్టరు ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థినీ విద్యార్థులతో పాఠాలను చదివించారు. ఇంటి వద్ద హెూమ్ వర్క్ పూర్తి చేసుకొని చక్కగా చదువుకోవాలని విద్యార్థులతో అన్నారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రమౌళి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఎంపిఓ ప్రేమలత, ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య,రహిమున్నీసా ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ వో సి అందచేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



సికే న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) జనవరి 9:నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తోందని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని తంగడపల్లి గ్రామానికి చెందిన ఊదరి పుష్పమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. మెరుగైన వైద్యం కోసం మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉబ్బు వెంకటయ్య కి తెలియగా ఇట్టి విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కింద దరఖాస్తు చేసుకోగా 1,50,000 వేల రూపాయల ఎల్ వో సి మంజూరైంది.ఈ మేరకు మంగళవారం మునుగోడు క్యాంపు కార్యాలయంలో పుష్పమ్మ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎల్ వో సి అందజేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ ,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేతరాజు అచ్చయ్య,4వ వార్డ్ కౌన్సిలర్ అంతటి బాలరాజు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రావుల స్వామి, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 09:మోటకొండూరు మండలంలో 31మంది లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసినారు.గత ప్రభుత్వ పలు పథకాలతో పాటు ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకాలను ప్రతి లబ్ధిదారులకు అందజేస్తామని బీర్ల ఐలయ్య అన్నారు.మోటకొండూరు మండలంలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మాణం చేసి సొంత భవనాల్లో పాలన కొనసాగేలా చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు సర్పంచ్ శ్రీలత,తహసీల్దార్ శాంతిలాల్,ఎంపీడీఓ రామస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు పెద్దపీట వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం......ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



సి కే న్యూస్ యదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 09:ఆలేరు పట్టణంలో కళ్యాణ లక్ష్మీ చెక్కులను ప్రభుత్వ విప్,అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ మండలంలో 64చెక్కులను లబ్ధిదారులకు అందించమని అన్నారు..మిగిలిన రాని చెక్కులను ఆర్డీవో ద్వారా తొందరలోనే లబ్ధిదారులకు అందిస్తామన్నారు.కళ్యాణ లక్ష్మీ వల్ల బాల్యవివాహాలు తగ్గాయని అన్నారు. ప్రభుత్వ ఏర్పడిన నెల రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అశోక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం. ఎ. ఏజాస్,మున్సిపల్ కౌన్సిలర్లు శామంత రెడ్డి, భూపతి,తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీడీఓ జ్ఞాన ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలను సందర్శించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



సి కె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) జనవరి 9:చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 13వ వార్డులో ఉన్నటువంటి కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలను మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు మంగళవారం సందర్శించారు.కళాశాలకు పక్కనే ఉన్నటువంటి డ్రైనేజీతో విద్యార్థులకు దోమల బెడద లేకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం ఏర్పాటు చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్ రాంబాబుకు ఆదేశించారు.

పాఠశాలకు కావల్సినటువంటి వసతులను కల్పించి బాలికలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి, కస్తూర్బా గాంధీ ప్రిన్సిపల్ భవాని,నాయకులు తొర్పునూరి రవి గౌడ్, తోర్పునూరు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాట్ సర్క్యూట్ తో రూ. 20 లక్షల ఆస్థి నష్టపోయిన బొల్లం సైదులు

నిరాశ్రయులైన రైతు కుటుంబం

వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ బానోతు రాము



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండలంలోని చేగొమ్మ గ్రామానికి చెందిన బొల్లం సైదులు అనే సన్నకారు రైతు ఇంట్లో జరిగిన విద్యుత్ షాట్ సర్క్యూట్ మూలంగా ఇంట్లో ఉంచబడిన సుమారు 100 క్వింటాల పత్తి,65 బస్తాల వడ్లు, ఇంట్లో ఉన్న సమస్త వస్తువులు కాలిపోయి బూడిద పాలైనాయి. గ్రామస్థులు తెలిపిన వివరాలు ప్రకారం బొల్లం సైదులు కు తనకు ఉన్న నాలుగు ఎకరాల భూమితో పాటు కొంత భూమిని కౌలుకు తీసుకొని సేద్యం చేయుచున్నారు. ఈ మధ్యకాలంలో పత్తి పంట పక్వానికి రాగా కూలీలతో పత్తి తీత పనులను పూర్తి చేసి రేటు ఆశాజానాకంగా లేక పోవడంతో సుమారు 100 క్వింటాల పత్తిని ఇంట్లోనే నిలువ చేశారు. అదే విధంగా సుమారు 65 బస్తాల వరి దాన్యాన్ని కూడా నిలువ చేశారు. వ్యవసాయ పనులు ఇంకో వారం రోజుల్లో పూర్తి కాగానే ఈ లోగా సంక్రాతి పండుగ తరువాత తమ పంటను అమ్మి కౌలుకు, పెట్టుబడులు పెట్టిని వారి భాకీలు తీరుద్దామని పుట్టెడు ఆశతో ఉన్నాడు. ఈ లోగా మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో నుండి మంటలు వ్యాపించటం తో పరిసర ప్రాంతాల ప్రజలు గమనించి అగ్నిమాపక సిబ్బంది కి సమాచారం అందించారు. స్పందించిన అధికారులు ఫైర్ ఇంజన్ తీసుకొచ్చే లోపే మంటలు నలుధిక్కుల వ్యాపించి ఇంటికి కూడా అంటుకొనిఉండగా వెంటనే ఫైర్ సిబ్బంది ఎగిసిపడుతున్న మంటలు అదుపుచేసే లోపే ఆ ఇంట్లోని పత్తి, ధాన్యం, ఇంట్లోని బట్టలు, వంట సామాగ్రి, పలు ఎలక్ట్రానిక్ వస్తువు ఒకటేమిటి మంచాలు, ఫర్నీచర్ అంతా సమస్తం కాలిపోయాయి.వాసలతో ఉన్న పెంకు టిల్లు కూడా మంటల వ్యాప్తికి పాక్షికంగా కాలిపోయింది. మంటలు వ్యాపిస్తున్న ప్రారంభ దశలో కొద్ది మంది యువకులు ధైర్యం చేసి ఇంట్లోకి వెళ్లి గ్యాస్ సిలెండర్ బయటకు తీసుకొని రావడం మూలంగా పెను ప్రమాదం తప్పింది.పగలు కావడంతో కుటుంబ సభ్యులు బయటకు పనులకు వెళ్ళటంతో ప్రాణలు మిగిలాయి.సుమారు 20 లక్షల రూపాయల ఆస్థి నష్టం జరిగింది. అంతేకాకుండా తన సోదరుడి బిడ్డ వివాహం నిశ్చయం అయిన కారణంగా ఇంట్లో 6 లక్షల రూపాయలు కూడా ఈ సంఘటనలో దగ్ధమైపోయినయయి.

దీంతో విషయం తెలుసుకొన్న భాధితులు ఇంటికి వచ్చి చూడగానే అక్కడ భూడిద తప్ప ఇంటి ఆనవాళ్లు లేకుండా పోయాయని కన్నీళ్ళపర్యాంతమైయ్యారు. మాకు కట్టుబట్టలు తప్ప ఏమి మిగలలేదని చేస్తున్న రోదనలు ప్రతీ ఒక్కరి మనసు కలిచివేసింది.మేము బ్రతికేది ఎట్లా, కౌలు డబ్బులు, అప్పులు ఎలా చెల్లిస్తామని రోదిస్తున్నారు.విద్యుత్ షాట్ సర్క్యూట్ మూలంగానే మంటలు వ్యాపించి ఉంటాయని స్థానికులు భావిస్తున్నారు. మండల అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించి బొల్లం సైదులును ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఈ సంఘటన తెలియగానే కుసుమంచి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బానోతు రాము సంఘటన స్థలికి చేరుకొని పంచనామా నిర్వహించి ఎంత మేరకు నష్టం వాటిల్లిందో అంచనా వేస్తామని ఈ సందర్భంగా బాధితులకు తెలియజేశారు.

# ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్ ను విజయవంతం చేయండి





- కైట్ ఫెస్టివల్ ను పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు విస్తరిస్తాం
- తెలంగాణ కళలకు పూర్వ వైభవం తీసుకువస్తాం
- 16 దేశాలకు చెందిన కైట్ ప్లేయర్స్ తో ఫెస్టివల్
- సుమారు 15 లక్షల మంది సందర్శకులు వస్తారని అంచన
- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక ,పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గారు

**సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:** హైదరాబాద్ లో జనవరి 13 నుంచి 15 వరకు జరిగే కైట్ అండ్ అంతర్జాతీయ స్వీట్ ఫెస్టివల్ ను విజయవంతం చేయాలని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు మంగళవారం డా. బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో వివిధ దేశాలు, రాష్ట్రాలకు చెందిన పలువురు ప్రతినిధులతో , సంబంధిత మంత్రి బేటీ అయ్యారు. అనంతరం ఆయన వారితో మాట్లాడుతూ కైట్ ప్లేయర్లు రకరకాల పతంగులు తీసుకుని ఇతర దేశాల నుంచి ఇక్కడకు వచ్చి మనకు పరిచయం చేయడం సంతోషంగా ఉందన్నారు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే గాలి పటాల పండుగ ఏర్పాట్లను వాటిపై ఆయన వారితో చర్చించారు. దేశ, విదేశాల నుంచి వచ్చే అతిధులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఘనమైన ఆతిథ్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిభింబించేలా ఘనంగా ఏర్పాట్లు చేయాలన్నారు. భవిష్యత్ లో ఈ వేడుకను మరింత ఘనంగా నిర్వహించేందుకు ఏమైనా సలహాలు, సూచనలు ఇవ్వాలని, ప్రతిపాదనలు అందజేయాలని ఆయన ప్రతినిధులను కోరారు. అనంతరం సెక్రటేరియట్ మీడియా పాయింట్ లో మంత్రి జూపల్లి మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఒక 'మినీ ఇండియా' అని ఆయన అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు, ప్రాంతాలే కాకుండా ఇతర దేశాల నుంచి కూడా కాస్మోపాలిటన్ సిటీలో స్థిరపడ్డారని పేర్కొన్నారు. ఎన్నో మతాలకు హైదరాబాద్ నెలవుగా మారిందన్నారు. హైదరబాద్ బ్రాండ్ ఇమేజ్ ను పెంచేలా అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. సుమారు 15 లక్షల మంది సందర్శకులు వస్తారని అంచనా వేస్తున్నామని తెలిపారు. 16 దేశాలకు చెందిన కైట్ ప్లేయర్స్ తో పాటు వివిధ రాష్ట్రాల కైట్ ప్లేయర్స్ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ లో పాల్గొంటారని వెల్లడించారు. వివిధ రకాల, రంగుల పతంగులను ఎగురవేస్తారని అన్నారు వివిధ రాష్ట్రాలకు చెందిన వారు తమ ఇంట్లోనే తయారు చేసిన 400 రకాల స్వీట్లతో పాటు తెలంగాణ వంటకాలను పుడ్ కోర్టులో విక్రయిస్తారని చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ప్రదర్శిస్తారని అన్నారు. వీక్షకులకు ఉచిత ప్రవేశం ఉంటుందని, అందరూ ఆహ్వానితులే ఇంటర్నేషనల్ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ కు ఆహ్వానించారు
కైట్ ఫెస్టివల్ ను పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు విస్తరిస్తాం
రానున్న రోజుల్లో ఇంటర్నేషనల్ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ ను పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు విస్తారిస్తామని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, కళలకు పూర్వ వైభవం తీసుకు వస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు
ఈ కార్యక్రమంలో యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యాటక శాఖ డైరెక్టర్ కె.నిఖిల, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, క్లిక్ (%జూ×జ%) ప్రతినిధులు బెంజిమిన్, అభిజిత్, ఇంటర్నేషనల్ కైట్ ప్లేయర్ పవన్ సోలంకీ, తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా అక్షింతల శోభాయాత్ర చేగుంటలో



**సీ కే న్యూస్చేగుంట రిపోటర్ కొండి శ్రీనివాస్ జనవరి 09 :** మెదక్ జిల్లా చేగుంట మండలం పట్టణ%శీ% లో ఆరాధ్య దైవం అవతార పురుషుడు శ్రీ రామచంద్ర మూర్తి జన్మస్థలం అయినటువంటి అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను
మంగళవారం రోజు ఉదయం ఇంటింటికి చేరవేయడం జరిగింది దీనితోపాటు అయోధ్యలో నిర్మించినటువంటి రామ మందిరం చిత్రపటం మరియు రామ మందిరం గురించి ఉన్న కరపత్రము అందజేయడం జరిగింది దీనిలో అయోధ్య రామ మందిర కమిటీ సభ్యులు గ్రామ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్,చింతల భూపాల్, కే రాజేష్, పూల సంతోష్,మరియు గ్రామ మహిళలు . గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అనంత బాబు ఆధ్వర్యంలో వైసీపీలో చేరిన ప్రముఖ న్యాయవాది.



**సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 09,** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల సచివాలయ పరిధిలోని, గుండాల కాలనీకి చెందిన ప్రముఖ న్యాయవాది, ( ఎస్సీ ఎస్టీ లాయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ) ప్రస్తుతం టిడిపి పార్టీలో ఎంతో చురుకుగా వ్యవహరిస్తున్నప్పటికీ, ఆ పార్టీలో సరైన గుర్తింపు రాకపోయేసరికి, గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి, గుండాల సర్పంచ్ గుండి సీతాలక్ష్మి, ద్వారా, రంపచోడవరం నియోజకవర్గపు, గౌరవ ఎమ్మెల్సీ అనంత బాబు గారి సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, వైఎస్ఆర్సిపి పార్టీ సిద్ధాంతాలు, పార్టీ కార్యాచరణ, ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలు, అమ్మ వడి,ఇంగ్లీషు మీడియం, ఇంకా అనేక పథకాలు పేద ప్రజల సంక్షేమం ఆరోగ్య శ్రీ పథకం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే సాటి, పాలనలో పారదర్శకత అభివృద్ధి, నేరుగా పథకం ప్రజలకు అందుతుంది అని అందుకే, మంత్రముగ్ధడనై, ఈ పార్టీలో చేరానని తెలిపారు. రాబోయే కాలంలో మరల జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి అని ,ఆయన ముఖ్యమంత్రి కావాలని రాబోయే ఎన్నికల్లో అత్యధిక అసెంబ్లీ స్థానాలు గెలిపించాలని పిలుపునిచ్చారు.

# మహిళల మధ్య చిచ్చుపెట్టిన ఒక్క రూపాయికే చీర.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 09,** ఒక రూపాయి చీర కోసం మహిళలు భారీగా చీరల దుకాణం వద్దకు చేరుకున్నారు. అంబేద్కర్ సెంటర్లో ఉన్న ఒక వస్త్ర దుకాణ యజమాని ఒక్క రూపాయికే చీరలు ఇస్తామని ప్రకటించడంతో ఉదయం నుంచి షాప్ ఎప్పుడు తీస్తారా అని కాపు కాసారు. గత రెండు రోజులుగా చుట్టుపక్కల గ్రామాల్లో ఒక రూపాయికే చీర ఇస్తామని ఆటోలో ప్రచారం చేయడంతో చీరల కోసం మహిళలు దుకాణం వద్ద ఎగబడ్డారు.
1రూపాయి చీర కోసం మహిళలు ఒకరిని ఒకరు నెట్టుకున్నారు.
భారీగా కదిలి వచ్చిన మహిళలు ఒకేసారి దుకాణంలోకి రావడంతో వస్త్ర దుకాణ యజమాని అందరినీ బయటికి నెట్టేసి దుకాణాన్ని మూసివేశాడు.
దుకాణం తెరవడం లేదని మహిళలు ఆందోళనకు దిగడంతో పోలీసులు అక్కడికి చేరుకొని వస్త్ర దుకాణ యజమానిని అదుపులోనికి తీసుకున్నారు.
చాలా మంది మహిళలు ఒక్క రూపాయి చీర కోసం మధ్యాహ్నం వరకు దుకాణం వద్ద నిరీక్షించి వెనుదిరిగారు.

# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి.

- కార్మికులకు అండగా సిపిఐ




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 09,** మంగళ వారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణం రైల్వే స్టేషన్ నందు రైల్వే కార్మిక యూనియన్ (ఎ సి ఆర్ ఎం యు) వారి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అమలుపరిచిన కొత్త పెన్షన్ విధానం రద్దు చేయాలని రెండు రోజుల రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావు కార్మికుల దీక్షకు మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కొత్త పెన్షన్ విధానం వలన రైల్వే కార్మికులు వారికి రావలసిన రాయితీలను కోల్పోతున్నారని అన్నారు. దేశంలో అతిపెద్ద సంస్థ ఈ సంస్థ నందు లక్షకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు పనిచేస్తున్నారని దేశ ఆర్థిక వ్యవస్థలో రైల్వే ద్వారా ఆదాయం భారీగా సమకూరుతుందని అన్నారు. కార్మికులకు రావలసిన రాయితీలను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు పరచాలని ప్రభుత్వ ఉద్యోగి పదవీ విరమణ అనంతరం తనకు వచ్చే పింఛన్ పై ఆధారపడి జీవనం సాగిస్తుంటాడని అన్నారు. ప్రభుత్వం అమలుపరిచిన కొత్త పెన్షన్ విధానం వలన ఎంతగానో నష్టపోతుందని అన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు .కార్మికులకు సిపిఐ పార్టీ, ఏఐటీయూసీ కార్మిక సంఘం అన్నివేళలా అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా, సికింద్రాబాద్ డివిజనల్ ప్రెసిడెంట్ ఎస్ కే కాజా బాబా, భద్రాచలం రోడ్ రైల్వే కార్మిక నాయకులు కొలా వెంకటేశ్వర్లు, బస్వారి పుల్లయ్య, ఓం కుమార్, పవన్, రామారావు, రవి రాజ్, నవీన్, రవితేజ, నాగరాజు, వై గోపాలరావు, లక్ష్మణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ రోహిత్ రాజు ను మర్యాదపూర్వకంగా కలసిన మహిముద్ ఖాన్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 09,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు నూతనంగా వచ్చిన ఎస్పీ రోహిత్ రాజును జిల్లా ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి. కరీమ్ పాషా కొత్తగూడెం నియోజకవర్గ మైనార్టీ నాయకులు గౌసుద్దీన్, లక్ష్మీదేవి పల్లి మండల మైనార్టీ అధ్యక్షులు అయుబ్ ఖాన్, బూర్గంపాహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి మీరా, తదితరులు పాల్గొన్నారు.

# నూతన హంగులతో భవన సముదాయాల నిర్మాణం చేపట్టాలి.

**త్వరితగతిన నిర్మాణాలు పూర్తిచేసి వ్యాపారులకు అందించాలి.**

**సింగరేణి వ్యాపార సముదాయాలను పరిశీలించిన ఎమ్మెల్యే, సింగరేణి సిఎండి బలరాం.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 09,** కొత్తగూడెం పట్టణంలోని రైతు బజార్ ఏరియాలోని సింగరేణి వ్యాపార సముదాయాలను కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంతో కలిసి మంగళవారం పరిశీలించారు. వ్యాపారులను కలుసుకొని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సింగరేణి సంస్థకు చెందిన ఈ సముదాయాలు శిథిలావస్థకు చేరుకోవడంతో వాటి స్థానంలో కొత్త భవనాలు నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈమేరకు సింగరేణి అధికారితో కలిసి కూనంనేని ఈ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఈ భవనాలు పురాతనమైనవి కావడం వలన వ్యాపారస్తులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని అధికారులకు చెప్పారు. పాత భవనాల స్థానంలో వెంటనే కొత్తవి నిర్మించాలని, వ్యాపారులకు నష్టం జరగకుండా త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలనీ కోరారు, సముదాయాల్లో సకల సౌకర్యాలు కల్పించాలని కోరారు. కొత్తగూడెం చుట్టుపక్కల ప్రాంతాల నుండి అనునిత్యం వ్యాపార కార్యకలాపాలు చేయుటకు అనేక మంది రైతులు, వ్యాపారస్తులు వస్తుంటారని అన్నారు. వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని, ఆధునిక పద్ధతిలో కొత్త భవనాల నిర్మాణం చేపట్టాలని కోరారు. భవన నిర్మాణాలు పూర్తయిన వెంటనే ప్రస్తుతం వ్యాపారాలు చేసుకుంటున్న వారికే అప్పగించాలని. వారి వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, ఏఐటీయూసీ జిల్లా నాయకులు గెద్దాడి నగేష్, వంగా వెంకట్ వున్నారు.

# ఉత్తమ అవార్డు గ్రహీత బైరీకి పాత్రికేయుల ఆధ్వర్యంలో ఘన సన్మానం....



**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 09:** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు టి ఆర్ 9 ఎలక్ట్రానిక్ మీడియా బైరి విశ్వనాథం గౌడ్ ఇటీవల టి ఆర్ 9 సీఈఓ తూర్పు రమేష్ చేతుల మీదుగా ఉత్తమ పాత్రికేయులుగా అవార్డు అందుకోవడం జరిగింది. సోమవారం ఈ సందర్భంగా పాత్రికేయ మిత్రులు బైరి విశ్వనాథమును శాలువాతో సత్కరించి, ఘనంగా అభినందించారు. నిష్కలంశంగా,ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా పాత్రికేయ వృత్తిని నిర్వర్తించినందుకు యాజమాన్యం గుర్తించి ఉత్తమ అవార్డు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయ మిత్రులు చింతకింది వెంకటేశ్వర్లు,మోకు దెబ్బ ఆలేరు మండల అధ్యక్షుడు పోతుగంటి సంపత్ కుమార్ గౌడ్,నరసింహ చారి,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు రేడియం స్టిక్కర్లను వేయించుకోవాలి

- భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 09,** భద్రాచలం – ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాల రేటును తగ్గించే ప్రయత్నంలో భద్రాచలం పోలీసులు ట్రాక్టర్ డ్రైవర్లకు రేడియం స్టిక్కర్లు వినియోగం, ఉపయోగాల కు సంబంధించి అవగాహన సదస్సును బ్రిడ్జి సెంటర్ లో ఏర్పాటు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 25 ట్రాక్టర్లను పట్టుకొని వాటికి రేడియం స్టిక్కర్లను వేపించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లడుతూ భారీ వాహనాల్లో తక్కువ దృశ్యమానత , ప్రతిబింబించే రేడియం స్టిక్కర్లు లేకపోవడం తరచుగా రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలలో ఒకటిగా మారిందని ఆయన పేర్కొన్నారు. రానున్న 15 రోజుల వరకు ఇందుకు సంబంధించిన స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ట్రాక్టర్లు, లారీలు , ఇతర వాహనాలకు రేడియం స్టిక్కర్లు లేని వాహనదారులు స్థానిక ఆర్టీవో కార్యాలయం వద్ద వాటిని పొందాల్సిందింగా ఏఎస్పీ పరితోష్ పంకజ్ సూచించారు. పరిమితికి మించి వాహనాల్లో వస్తువులను, జామాయిల్ కర్ర లోడ్ లను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ఇటీవల కాలంలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వాడకాన్ని తగ్గించారని, హెల్మెట్ వాడితే మీ కుటుంబమే సురక్షితంగా ఉంటుందని, పోలీసులు జరిమానా విధిస్తారని నాసిరకం హెల్మెట్లు వాడవద్దు అని , ఐఎస్ఐ మార్కు ఉన్న హెల్మెట్లు మాత్రమే ఉపయోగించాలని ఆయన తెలిపారు. రాత్రి సమయాల్లో అత్యవసరంగా వాహనాల పై తిరుగుతూ పోలీసులకు పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని, సామాన్య ప్రజలకు ఇబ్బంది కలిగించే పనులు ఎవరు చేసినా వారి పై ఎంతటి చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడ బోమని భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం టౌన్ సిఐ నాగరాజు రెడ్డి, ఎస్ఐ పీవీఎన్ రావు, ట్రాఫిక్, టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాది ఫ్రెండ్లీ ప్రభుత్వం
# ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం





**బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజల ఆశలకు అనుగుణంగా పాలన జరగలేదు**

**విద్యుత్ ఉద్యోగుల డైరీని ఆవిష్కరించిన మంత్రి జూపల్లి**

**కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యోగులందరికీ సమ న్యాయం జరుగుతుంది**

**మా ఫ్రెండ్లీ ప్రభుత్వంలో అందరి సమస్యలు తీరుతాయి**

**రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:**డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్మృతివనం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల (1104) సంఘం డైరీ, క్యాలెండర్ ను మాజీ ఎంపీ మల్లు రవితో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం ఆవిష్కరించారు

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ తమది ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని, విద్యుత్ శాఖలో ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను పరిశీలించి తప్పకుండా పరిష్కరిస్తుందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఎన్నో ఆశలతో అనేక ఉద్యమాలు చేసి సాధించుకున్న తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ప్రజల ఆశలకు అనుగుణంగా పరిపాలన జరగలేదన్నది వాస్తవమని ఆయన అన్నారు. ఈ పదేళ్ళలో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 7 లక్షల కోట్ల అప్పుల భారం మోపిందని, పాలన గాడీ తప్పిందని ఆయన తెలిపారు. అందుకే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, ప్రజలకు ఇచ్చిన హామీలను ఖచ్చితంగా నెరవేరుస్తామని, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విద్యుత్ ఉద్యోగుల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో చర్చించి పరిష్కరించుకుంటామని మాట్లాడుతూ చెప్పారు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరికీ కూడా సమ న్యాయం జరుగుతుందని ఆయన మాట్లాడుతూ తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సైబర్ మోసగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలి
## మాడ్గుల్ సబ్ ఇన్స్పెక్టర్ రాములు



**రంగారెడ్డి జిల్లా మాడ్గుల్ మండల్ సీకే న్యూస్ ప్రతినిది**నిన్న మాడ్గుల్ మండల్ ఇర్విన్ గ్రామం లో సి ఐ రాజశేఖర్ ఆదేశాల మేరకు సైబర్ నేరల పట్లా ప్రజలకు అవగాహనా సదస్సు ఇర్విన్ బస్టాండ్ లో ఏర్పాటు చేసారు ఎస్ ఐ రాములు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలా పేరుతో ఫోన్ చేసి మోసలకు పల్పబడుతున్నారు లోన్స్ ఇస్తామని అని ఎవ్వరు ఫోన్ చేసిన ఎట్టి పరిస్థితిలో ఓటీపీ చెప్పొద్దని దానివల్ల డబ్బులు డ్రా చేసే అవకాశం ఉందని పోలీస్ స్టేషన్లలో ఆన్ లైన్ మోసాలు కేసులు ఎక్కువగా వస్తున్నాయి అని సైబర్ నేరగాళ్ల పట్లా జాగ్రత్తగా ఉండాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో సీనియర్ కానిస్టేబుల్ రాజు ఇర్విన్ గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు

## రోడ్డు భద్రత పాటించాలి




**టేకులపల్లి సీకే న్యూస్ ప్రతినిది**రోడ్డు ప్రమాదాల నివారించుటకు టేకులపల్లి మండలంలోని ట్రాక్టర్లు కలిగిన యజమానులు అందరూ వారి యొక్క ట్రాక్టర్ ట్రాలీలకు ఇంజన్లను రాత్రి సమయాలలో గుర్తించే విధంగా రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేసుకోవాలని టేకులపల్లి సిఐ ఇంద్రసేనారెడ్డి ఎస్సై రమణారెడ్డి టేకులపల్లి ట్రాక్టర్ కి ఉచితంగా రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ప్రమాదాలు నివారణలో ప్రజలు తోడ్పాటు అవసరం ఉందని పోలీసులు తెలిపారు ఈ స్టిక్కర్ అందరు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు

# నేటి శాస్త్రమే రేపటి సాంకేతికత





**విద్యార్థులు ఎదగడానికి విజ్ఞానశాస్త్రమే మూలం**

**వైజ్ఞానిక దృక్పథంతో విద్యార్థులు ఇష్టపడి చదివి ఎదగాలి**

**మేధస్సుకు పదును పెడితే కృషితో విజయం తప్పదు**

**ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అనిత హరినాథ్ రెడ్డి**

**శాసనమండలి సభ్యులు ఎ.వి.యన్ రెడ్డి,**

**స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి..**

**ఇబ్రహీంపట్నం సీకే న్యూస్ ప్రతినిది** జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శిని నేడు గురుకుల విద్యాపీఠ్, ఇబ్రహీంపట్నం నందు ఉత్సాహంగా ప్రారంభమైంది. రాష్ట్ర విద్యాశిక్షణ పరిశోధన సంస్థ సౌజన్యముతో రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధ్వర్యములో రెండు రోజులపాటు జరిగే ఈ బాలల వైజ్ఞానిక పండుగను మంగళవారం ఉదయం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అనిత హరినాథ్ రెడ్డి, శాసనమండలి సభ్యులు ఎ.వి.యన్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా సమావేశంలో పాల్గొన్న జిల్లాపరిషత్ చైర్ పర్సన్ అనిత హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనా శక్తిని పెంపొందించడంలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని, విద్యా వ్యవస్థ బాగుపరచడములో ప్రజాప్రతినిధులు సహకరిస్తే, ఉపాధ్యాయులు సృజనను కల్పిస్తే విద్యార్థుల మేధస్సు వికసిస్తుందని తెలిపారు. కార్యక్రమ విశిష్ట అతిథి శాసనమండలి సభ్యులు ఎ.వి.యన్ రెడ్డి మాట్లాడుతూ నేటి ఆధునిక సాంకేతికత ఒక్క రోజులో పుట్టలేదని, ఎన్నో వేల సంవత్సరాల నిరంతర ఆలోచన, తపన, నిర్విరామ కృషితో అది సాధ్యమైందని ఇటువంటి లక్షణాలు విద్యార్థులు అలవర్చుకోవాలని తెలియజేశారు. స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ప్రసంగిస్తూ సమాజ వికాసానికి విద్య మూలమని, మన రంగారెడ్డి జిల్లాల్లో సమాజానికి దిక్సూచిగా ఉండే అనేక మంది విద్యార్థులు చదువుతుండడం ఎంతో సంతోషమని, రాష్ట్రానికి మన జిల్లా విద్యారంగంలో మార్గదర్శకం కావాలని వారు ఆకాంక్షించారు. జిల్లా అడిషనల్ కలక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ సైన్స్ అంటేనే తెలుసుకోవడం అని, ఒక చిన్న ప్రశ్న నుండే ఎంతో మేధోమదనం జరిగి కొత్త ఆవిష్కరణలు రూపుదిద్దుకుంటాయని విద్యార్థులందరూ ఇటువంటి విశ్లేష ణాత్మక ఆలోచనను బాల్యదశనుండే అలవాటు చేసుకోవాలని, భవిష్యత్ శాస్త్రవేత్తలు కావాలని వారు సూచించారు. ప్రదర్శనకు వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశ్నలు అడుగుతూ సైన్స్ రూపకల్పనలో ఎందరో మేధావులు, శాస్త్రవేత్తల చిత్రపటాలను ప్రదర్శించి వారి గురించి విద్యార్థులకు తెలియపరిచిన ప్రిన్సిపల్ శ్రీనివాస్ ను, ఉపాధ్యాయులను అభినందించారు. ఇబ్రహీంపట్నం ఎం.పి.పి. కృపేశ్ మాట్లాడుతూ నాటి ఆర్యభట్ట నుండి నేటి ఇస్రో చైర్మన్ సోమనాత్ వరకు వారు ఎదగడానికి విజ్ఞానశాస్త్రమే మూలమని, అటువంటి వైజ్ఞానిక దృక్పథంతో విద్యార్థులు ఇష్టపడి చదివి ఎదగాలన్నారు.స్థానిక జడ్.పి.టి.సి. బి. మహిపాల్ మన దేశం చంద్రయాన్-3, ఆదిత్య-యల్ 1 వంటి విజయవంతమైన అంతరిక్ష పరిశోధనలతో ప్రపంచదేశాలలో ముందు వరుసలో ఉన్నదని, దీనిని నేటి విద్యార్థులు అందిపుచ్చుకొని ఇంకా ముందుకు తీసుకెళ్ళాలని ఆకాక్షించారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి ఇటువంటి వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులు ఎదగడానికి చక్కని అవకాశాన్నిస్తాయని, మేధస్సుకు పదును పెడితే కృషితో విజయం తప్పక సాధించవచ్చని వారు అన్నారు. ప్రదర్శన కన్వీనర్, జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు ఈ ప్రదర్శనలో గణిత, వైజ్ఞానిక పర్యావరణ ప్రాజక్టులు 312 ప్రదర్శింపబడుతున్నాయని, ప్రదర్శనలో పాల్గొనే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యము కలుగకుండ అన్ని సదుపాయలు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. గురుకుల విద్యాపీఠ్ ప్రిన్సిపాల్ డి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు తమ పాఠశాలను మరొకసారి ఎంచుకున్నందుకు జిల్లా విద్యాశాఖకు కృతజ్ఞతలు తెలిపినారు. సమావేశము అనంతరం ముఖ్యఅతిథులు ప్రదర్శన స్టాళ్ళను ప్రారంభించి ప్రాజక్టులను పరిశీలించారు.ఇటువంటి నూతన ఆలోచనలతో ప్రాజక్టులను రూపొందించిన విద్యార్థులను వాటిని రూపొందించుటకు ప్రేరణ కల్పించిన ఉపాధ్యాయులను అతిథులు అభినందించారు. ఈ కార్యక్రమంలో యాచారం వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి లక్ష్మీపతి గౌడ్, మాజీ ఎంపీపీ జ్యోతి శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గురునాథ్ రెడ్డి, పాండు రంగ రెడ్డి,మంకల దాసు, వరికుప్పల సుధాకర్, జైపాల్ రెడ్డి, మంకాల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ గ్రామాన మోడీ హవా

- వికాసిక్ భారత్ సంకల్ప యాత్రతో ప్రజల ముందుకు మోడీ సర్కార్
- అందుబాటులో సంక్షేమ పథకాలు
- జాతీయ దళిత మోర్చా కార్యదర్శి ఎస్. కుమార్



**పెద్దపల్లి జిల్లా ( సీ కే న్యూస్ మంథని) జనవరి 09:**
దేశంలో బీజెపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో గ్రామ గ్రామాన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హవా కొనసాగుతుందని బిజెపి జాతీయ దళిత మోర్చా కార్యదర్శి ఎస్. కుమార్ అన్నారు. మంగళవారం సెంటనరీ కాలనీలో విలేకరులతో ఆయన మాట్లాడారు. బిజెపి 10 సంవత్సరాల ప్రభుత్వంలో ప్రపంచ దేశాల నడుమ భారతదేశం టీవీ గా నిలపబడిందని, దేశ రక్షణ సంక్షేమం, ప్రజల ఆరోగ్య స్థితిగతులను మోడీజీ ప్రభుత్వం మెరుగుపరిచిందని అన్నారు. బిజెపి ప్రభుత్వం ఏర్పాటుచేసిన వికాసిక్ భారత సంకల్పయాత్రతో దేశంలో బిజెపి ప్రభుత్వం తెచ్చిన 320 సంక్షేమ పథకాలను గ్రామం స్థాయిలో ప్రజలకు అప్పటికప్పుడే సంక్షేమ పథకాల అందజేసే విధంగా దేశవ్యాప్తంగా 2500 వాహనాలను గ్రామా ప్రజలకు అందుబాటులోకి తెచ్చారనీ, కానీ కొందరు బుద్ధహీనులు వికాసిక్ భారత్ సంకల్ప యాత్రను బిజెపి ప్రభుత్వ ప్రచార కార్యక్రమానిగా పేర్కొంటూ వారి బుద్ధిహీనతను వెలగకుతున్నారని ఏద్దేవ చేశారు. రానున్న లోకసభ ఎన్నికల్లో దేశంలో

## సీయోను ప్రార్దన.సంఘ కాపరి పుట్టినరోజు వేడుకలు.పొలంపలి .లో










**( సీ కే న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ జనవరి 09**
చేగుంట మండల్ పోల్లంపల్లి లో సీయోను ప్రార్ధన మందిర సంఘ కాపరి రాజశేఖర్ . పుట్టినరోజు వేడుక ప్రభువైన ఏసుక్రీస్తు నామములో వేడుక . గత సంవత్సరం అంత వారిని ప్రభువైన ఏసుక్రీస్తు దయా కిరీటం ధరించి కాచి కాపాడిన దేవుడు 37 సంవత్సరాలు దేవుని కృపతో ఇప్పటివరకు . దేవుని దయతో ఆదరించిన ప్రభువైన ఏసుక్రీస్తు.38 సంవత్సరంలోకి అడుగు అడుగుపెడుతున్న సంఘ కాపరైన పాస్టర్ రాజశేఖర్ ను ఈ సంవత్సరం అంతా మరియు దీర్ఘాయుష్యనీతో నిండు నూరేళ్లు వర్ధిలి వారి మీద దయాకిరీటాన్ని మరొకసారి ధరించి మరియు పొలంపలికిని. సీయోనుప్రార్ధన మందిరనికి మరియు అనేకులకు దేవుని దర్శనముతో. వారి వలన అనేకుల రక్షణ పొందిన వారై ఉన్నారు అందుకును ప్రభువైన ఏసుక్రీస్తు నామములో .ఆమెన్ సీయోను ప్రార్ధన మందిర సంఘ కాపరి . అయినా రాజశేఖర్ బ్లస్సి.వారి కుమార్తె అద్వితీయ.. వారి కుటుంబాన్ని దేవుని ఆత్మతో దేవిని కృపతో దేవుని దయా కిరీటంతో అభిషేకించి కరుణ కటాక్షముతో వారికి వారి కుటుంబానికి దేవుని ఆత్మ చేత దీవించును గాక ఆమెన్ ఆమెన్ సంఘ కాపరి అయిన పాస్టర్ గారికి సీయోను ప్రార్ధన సంఘ సభ్యులు. మరియు వారి బంధుమిత్రులు వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాస్టర్ సోలోమోన్ .కుటుంబం పాస్టర్ అనందు కుటుంబం. పోలంపల్లి సీయోను సంఘ సభ్యులు.. సువార్త పీటర్ . మేరీ జోసెఫ్ లుదియా లాజర్ .రిబ్కా ఇస్సాకు. సెరుయ రమేష్ శారమ పౌలు..లావణ్య కుమార్.. అజయ్ అఖిల్ అభిలాష్ తేజ షడ్రక్ నరేష్. విష్ణు విశాల్ రుధీర్ యూదా. హర్షవర్ధన్. మరియ.శ్రీజ వైష్ణవి. శృతి.ప్రణయ్ అవినాష్. కీర్తన సహజ సంపూర్ణ జాషువా శ్రేష్ట ప్రవన్య. తదితరులు పాల్గొన్నారు